



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఏప్రిల్ 24, 2026 | సంపుటి : 2 | సంచిక : 193 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

- ఆర్టీసీ సమ్మెపై కేబినేట్ భేటీలో ప్రస్తావన
- నేడు చర్చలు జరపాలని డిప్యూటి సిఎంకు ఆదేశం
- అనాలోచిత చర్యలకు పాల్పడవద్దని శ్రీధర్ బాబు వినతి



హైదరాబాద్,ఏప్రిల్23 :
ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. నర్సంపేటలో ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన నేపథ్యంలో సిఎం ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది.

ఇదిలావుంటే ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరోవైపు.. ఈయూ ఆఫీసులో ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 24న అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన, 25న అన్ని డిపోల్లో వంటవార్పు, 26న జిల్లాల్లో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత, అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల నిరసన, 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.




## ఆర్టీసీ కార్మికులు తీవ్ర చర్యలకు పాల్పడొద్దు

- నేడు మంత్రుల బృందంద చర్చలకు సిద్ధం
- అనవసరంగా కుటుంబాలను రోడ్డుపాల్చేయవద్దు
- కార్మికులకు మంత్రుల వినతి

హైదరాబాద్,ఏప్రిల్23 :
ఆర్టీసీ కార్మికులు ఎవరూ తీవ్ర చర్యలకు పాల్పడవద్దని.. ఆవేశంలో ఉద్రేకానికి లోనయ్యి ఆత్మహత్యా ప్రయత్నాలు చేసుకోవద్దని మంత్రుల బృందం పిలుపునిచ్చింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై కేబినెట్ భేటీలో చర్చించామని.. సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కేబినేట్ భేటీ అనతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, దామోదరలు మీడియాతో మాట్లాడారు. నేడు ఆర్టీసీ కార్మికులతో డిప్యూటి సిఎం భట్టి బృదంచర్చలు జరుపుతుందన్నారు.ఉద్రేకంలో.. భయంతో.. ఆవేశంలో కార్మికులు తీవ్ర చర్యలకు పాల్పడితే.. కుటుంబాలకు అన్యాయం చేసినోళ్లు అవుతారని.. ఎవరూ ఆత్మహత్యా ప్రయత్నాలకు దిగవద్దని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ సమ్మె చాలా చాలా పెద్దదని.. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు..ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఆత్మ బలిదానాల ఆలోచనలను విరమించుకోవాలని.. అలాంటి ఆలోచనల వల్ల కుటుంబాలు వీధిన పడతాయని.. కార్మికుల న్యాయమైన డిమాండ్లు అన్నింటినీ అంగీకరిస్తామని స్పష్టం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని.. సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం వింటుందని.. మీ కుటుంబాలను గుర్తు చేసుకుని సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఆత్మహత్యాయత్నం చేసిన కార్మికుడు త్వరగా కోలుకోవాలని.. అతనికి కావాల్సిన వైద్య సాయం అంతా ప్రభుత్వం దగ్గరుండి చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.




## కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

- బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని
- నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం
- బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం
- సిఆర్‌డిఏ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,ఏప్రిల్23
రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే వంతెన ఐకానిక్‌గా ఉండాలని, బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆధ్యక్షతన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం జరిగింది. దీనిలో నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై పలు ఆమోదాలు తెలిపారు. ఈ సమావేశానికి సిఆర్‌డిఏ, ఎడిఐసిఎల్, ఆర్థిక, అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. పలు న్రపతిపాదనలపై చర్చించారు. బిట్స్‌పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సిఎం తెలిపారు. ఎపిలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందని సిఎం తెలిపారు. అలాగే రివర్‌ఫ్రంట్, ఎల్‌పిఎస్ లేఅవుట్ల నిర్మాణం, పనుల పురోగతిపైనా చర్చించారు. గతంలో భూములు పొందిన సంస్థలు పనులు వేగవంతంగా చేస్తున్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సిఎం ఆదేశించారు. 2027 నుండి అమరావతి క్యాంపస్ అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడికి తెలిపారు. గురువారం వెలగపూడి సచివాయలంలో సిఎం వారు కలిశారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న క్యాంపస్ పురోగతిపై వివరించారు. అమరావతి క్యాంపస్ ఐకానిక్‌గా నిర్మిస్తున్నామని, క్వాంటం, ఎఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

గజ్వేల్,ఏప్రిల్2
సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.







## సమ్మెపై ప్రభుత్వ వైఖరికి నిరసన.. నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్

నర్సంపేట, నల్గొండ:
తెలంగాణలో ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈక్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.




## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

హైదరాబాద్,ఏప్రిల్23 :
ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.




## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

యువత పట్టుదలతో ముందుకు సాగాలన్న మంత్రి వాకిటి

హైదరాబాద్,ఏప్రిల్23 :
హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల

## ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

- డబుల్ డెక్కర్ కారిడార్‌తో ట్రాఫజక్‌కు చెక్
- ప్రాజెక్ట్‌పై అధికారులతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి




హైదరాబాద్,ఏప్రిల్23 :
ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు.

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

- రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ
- పార్టీ సంస్థాగత నిర్మాణపైనా చర్చ
- నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన




న్యూఢిల్లీ,ఏప్రిల్23
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్వేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

మొదటిపేజీ తరువాయి
మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది.

పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

## కాళేశ్వరం పేరుతో తెలంగాణ సొమ్ము నాశనం
# హైకోర్టు తీర్పుపై ఎందుకు సంబరాలు చేస్తున్నారు

**- త్వరలోనే సంరాల రాంబాబులను లోపలేయడం ఖాయం**
**- మీడియా సమావేశంలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించారు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్దాలు, పిట్ట కథలు చెప్పారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయిందన్నారు. సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందన్నారు. బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ గుండెకాయ అన్నారని.. మేడిగడ్డ కుంగిపోయాక కాళేశ్వరం కూలిపోయినట్టే కదా అని ఎంపీ అడిగారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే ప్రమాదమని ఎన్‌డీఎస్ఏ చెప్పిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. నాణ్యత పాటించకుండా ప్రాజెక్ట్ కట్టి.. కూలిపోగానే కాంగ్రెస్‌పై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పు పట్టలేదని తెలిపారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విచారణకు రమ్మన్న అంశంపై మాత్రమే కోర్టు అభ్యంతరం తెలిపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అప్పు పుట్టకపోతే కార్పొరేషన్ ఏర్పాటు చేసి అప్పు తెచ్చారని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్
# ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

**- భారీగా పోలింగ్ శాతం నమోదు**

దేశంలో కీలక రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 5 గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో 152 సీట్లకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోని ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మే 4 సోమవారం వెల్లడిస్తారు. ఆయా రాష్ట్రాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని ఖచ్చితంగా ఇసి వెల్లడించనుంది. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## తమిళనాట పోటెత్తిన ఓటరు
# దాదాపు 83-శాతం పోలింగ్ నమోదు

**- ఓటింగ్ ప్రక్రియ ముగిసాక పెరగవచ్చని అంచనా**
**- సిఎం అభ్యర్థుల నియోజకవర్గాల్లో 80శాతం దాటిన పోలింగ్**

తమిళనాడు ఓటర్లు చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు.. తమిళనాడులో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియగా.. క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక పోలింగ్ శాతంగా నిలిచింది. తమిళనాడులో మొత్తం 4,71,60,321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 2011 ఎన్నికల్లో 78 శాతంగా నమోదైంది. 2021 ఎన్నికల్లో 73.63 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అయితే, ఈసారి ఆ రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరు నియోజకవర్గంలో 83.58 శాతం పోలింగ్ నమోదైంది. మాజీ సీఎం పళనిస్వామి పోటీ చేస్తున్న ఎడప్పాడి నియోజకవర్గంలో 89.09 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. నటుడు విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్‌లో 86.72 శాతం పోలింగ్ నమోదైంది. తిరుచిరాపల్లి ఈస్ట్‌లో 79.32 శాతం పోలింగ్ నమోదైంది. ఎండలను సైతం లెక్కచేయకుండా ఓటర్లు ఓటేసేందుకు క్యూ కట్టారు. ఇక, కొంగునాడు ప్రాంత జిల్లాల్లో కూడా రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది. కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, నమక్కల్, కరూర్, నీలగిరి, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈసారి తమిళనాడు ఓటర్లు ప్రజాస్వామ్యంపై తమ నిబద్ధతను చాటారు. భారీ ఎత్తున పోలింగ్ జరగడంతో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అధిక ఓటింగ్ శాతం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల బరిలోకి తొలిసారిగా దిగిన విజయ్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్క చేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### బెంగాల్లోనూ పోటెత్తిన జనం
### ఓటేసేందుకు భారీగా తరలివచ్చిన ఓటర్లు

**- దాదాపు 90శాతం వరకు పోలింగ్ నమోదు**
**- చెదురు ముదరు ఘటనలు మినహా ప్రశాంతం**

పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం మేర ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది. బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగనుంది. పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు చేశారు.

## కృష్ణానదిపై ఐకానిక్
# బ్రిడ్జి నిర్మాణం

మొదటిపేజీ తరువాయి
క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని వారికి సిఎం సూచించారు. క్యాంపస్ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేస్తున్నామని, మూడుదశలుగా దీన్ని నిర్మిస్తున్నామని వివరించారు. మొత్తం పదివేలమంది చదువుకునేలా క్యాంపస్ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. హరిత, నీలి నగరంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీపై మళ్లీ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై.. ఐకానిక్‌గా బ్రిడ్జి నిర్మించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా పార్టీ కేడర్‌ను సిద్ధం చేయడమే తమ తక్షణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్
# ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మొదటిపేజీ తరువాయి
అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

# ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

మొదటిపేజీ తరువాయి
సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ - విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ ప్రక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్ట్రక్చర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాలపై చర్చించారు. పూర్తి నాణ్యతతో బలమైన పిల్లర్లు, రెగ్యులర్ ఎలివేటెడ్ కారిడార్ కంటే పటిష్టంగా,వెడల్పుగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్లు నిర్మించాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ నేపథ్యంలో ఒకే వర్క్ ఏజెన్సీ నిర్మాణ పనులు చేపడితే సమన్వయలోపం లాంటి ఇబ్బంది లేకుండా..త్వరగా పూర్తి చేసేందుకు వీలుగా ఉంటుందనే అభిప్రాయం మంత్రి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు మానిటరింగ్ చేయడానికి వీలుగా ఉంటుందనీ,పనులు కూడా సమాంతరంగా జరుగుతాయని మంత్రితో అధికారులు తమ అభిప్రాయాలను చెప్పారు. మంత్రి సూచన మేరకు అందుకు అనుగుణంగా చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మోహన్ ప్రాజెక్ట్ కన్సెంట్ ఇచ్చేందుకు అంగీకరించారు. కన్‌స్టలెన్సీని పిలిచి డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారు చేయాలని నిర్ణయించారు. అధికారులు తమ స్థాయిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేస్తే.. వచ్చే వారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే ప్రారంభించేలా విజ్ఞప్తి చేస్తానని చెప్పారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి
శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం నాయకులు ఉప్పరి శేఖర్, ఆస్కానీ మారుతిసాగర్ తదితరులు పాల్గొన్నారు. భగీరథ జయంతి వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం అన్నారు. సగరులు సమస్యల పరిష్కారం కోసం ముందుంటాం అన్నారు. కలియుగంలో కూడా భగీరథుని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగుతున్నాం అని వెల్లడించారు. శివుని తలలో ఉండే గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానీయులు భగీరథుడు అని అన్నారు. భగీరథ ప్రయత్నం అంటూ నేటి సమాజం ముందుకు సాగుతుంది బసవేశ్వరుడు పనిలోనే దేవుడు ఉన్నారని చెబితే..పని సాధించేవరకు ప్రయత్నం చేయాలని భగీరథుడు చెప్పాడని అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే నేటి యువత ప్రేరణగా తీసుకోవాలన్నారు.
భగీరథున్ని దిక్సూచిగా తీసుకొని యువత ముందుకుసాగాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు.

## మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జి గారికి సన్మానం

# శాలువాతో సత్కరించిన హైకోర్టు న్యాయమూర్తి

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

ఈనెల ఏప్రిల్ 19వ తేదీ 2026 ఆదివారం రోజున కోరుట్లలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ బిల్డింగ్ ప్రారంభించిన హైకోర్టు జడ్జి మరియు జగిత్యాల జిల్లా ప్రోటోకాల్ జడ్జ్ శ్రీమతి రేణుక యారా గారు మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించారు.
మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారు చేసిన చట్టపరమైన పరిశోధనలు మరియు దర్యాప్తులలో పోలీసులకు ఆయన వెలువరించిన మార్గదర్శకాలు న్యాయవ్యవస్థలో విశేష గుర్తింపు పొందాయి.
ముఖ్యంగా, ఆయన గతంలో మంథనిలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న సమయంలో, పోలీసుల తదుపరి దర్యాప్తు (Further Investigation) సమయంలో పాటించాల్సిన చట్టపరమైన విధివిధానాలపై లోతైన పరిశోధన చేసి, కీలకమైన మార్గదర్శకాలను రూపొందించారు. ఆయన పరిశోధన వ్యాసాల యొక్క విశిష్టత విశేషంగా ప్రస్తుతించబడింది.



▪ **జాతీయ స్థాయి గుర్తింపు**

ఒక ట్రయల్ కోర్ట్ (దిగువ కోర్టు) జడ్జి చేసిన పరిశోధనను అత్యున్నత న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకోవడం చాలా అరుదైన విషయం. శ్రీ నాగేశ్వరరావు గారు రూపొందించిన మార్గదర్శకాలను మరియు ఆయన పరిశోధనను భారత సుప్రీంకోర్టు మరియు అలహాబాద్ హైకోర్టు తమ కీలక తీర్పులలో ఉటంకించాయి.

▪ **ముఖ్యమైన ప్రస్తావనలు**

- **సుప్రీంకోర్టు వెలువరించిన** CBI vs Hemendhra Reddy & others [(2023) 16 SCC 779] **కేసులో ఆయన పరిశోధనను ప్రస్తావించార్ను**
- **అలాగే అలహాబాద్ హైకోర్టు** Ajay Singh vs State of Uttar Pradesh [2024 SCC online all 9654] **కేసులోనూ ఆయన రూపొందించిన విధివిధానాలను ఉటంకించింది**

▪ **పరిశోధనాంశం**

ప్రధానంగా పోలీసులు కేసు దర్యాప్తు చేసేటప్పుడు చట్టబద్ధమైన నిబంధనలను (Statutory Procedures) ఎలా పాటించాలి మరియు దర్యాప్తులో పారదర్శకతను ఎలా కాపాడాలి అనే అంశాలపై ఆయన శాస్త్రీయమైన విశ్లేషణ చేశారు.

▪ **గౌరవ సత్కారం**

న్యాయశాస్త్రానికి ఆయన చేసిన ఈ విశిష్ట కృషికి గుర్తింపుగా, తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ రేణుక యార గారి చేతుల మీదుగా శ్రీ నాగేశ్వరరావు గారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి సి. రత్న పద్మావతి గారు మరియు ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి గారు,కోరుట్ల ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఇంచార్జ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి కె.పావని గారు మరియు మెట్టుపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ నారం అరుణ్ కుమార్ , పాల్గొన్నారు.
కోరుట్లలో కోర్టు బిల్డింగ్ ప్రారంభోత్సవంలో మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారిని సన్మానించడం పట్ల కోరుట్ల మెట్పల్లి న్యాయవాదులు, జగిత్యాల జిల్లాలోని అన్ని కోర్టుల సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. మెట్ పల్లి సీనియర్ సివిల్ గేట్ జె శ్రీ నాగేశ్వరరావు గారికి న్యాయ శాస్త్రం పై ఉన్న విశేషమైన అనుభవము పట్ల న్యాయవాదులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాగేశ్వరరావు గారి పరిశోధన అంశాలను న్యాయవాదులు చర్చించుకున్నారు.

▪ **శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారు రూపొందించిన మార్గదర్శకాలు ప్రధానంగా 'తదుపరి దర్యాప్తు'** (Further Investigation - Section 173(8) CrPC) **అనే అంశంపై దర్యాప్తు అధికారులు చట్టపరమైన లోపాలు లేకుండా పనిచేయడానికి ఆయన పోలీసులకు సూచించిన కొన్ని కీలక మార్గదర్శకాలు**

▪ **ముందస్తు సమాచారం**

Intimation to Court ..ఒక కేసులో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన తర్వాత, మళ్ళీ దర్యాప్తు (Further Investigation) ప్రారంభించాల్సి వస్తే, ఆ విషయాన్ని తప్పనిసరిగా సంబంధిత మెజిస్ట్రేట్ కోర్టుకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి.

▪ **అనుమతి అవసరం లేదు,కానీ సమాచారం**

**ముఖ్యం**

సెక్షన్ 173(8) ప్రకారం తదుపరి దర్యాప్తు చేయడానికి పోలీసులకు స్వయం ప్రతిపత్తి ఉన్నప్పటికీ, కోర్టుకు తెలియజేయకుండా దర్యాప్తు చేయడం చట్టవిరుద్ధం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

▪ **కొత్త ఆధారాల సేకరణ**

తదుపరి దర్యాప్తు అనేది కేవలం పాత సాక్ష్యాలను మళ్ళీ పరిశీలించడం కోసం కాకుండా, కొత్తగా లభించిన మౌఖిక లేదా డాక్యుమెంటరీ ఆధారాలను సేకరించడానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి.

▪ **సప్లిమెంటరీ ఛార్జ్ షీట్**

కొత్త ఆధారాలు లభించినప్పుడు వాటిని 'సప్లిమెంటరీ రిపోర్ట్' Supplementary Report రూపంలోనే కోర్టుకు సమర్పించాలి. అంతేకాని, మొదటి ఛార్జ్ షీట్‌ను వెనక్కి తీసుకోవడం వంటివి చేయకూడదు.

▪ **నిందితుల హక్కుల పరిరక్షణ**

దర్యాప్తు పేరుతో నిందితులను అనవసరంగా ఇబ్బంది పెట్టకూడదని, చట్ట పరిధిలోనే విచారణ జరగాలని ఆయన తన వ్యాసాలలో పేర్కొన్నారు.

▪ **శాస్త్రీయ పద్ధతులు**

దర్యాప్తులో ఫోరెన్సిక్ మరియు డిజిటల్ సాక్ష్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల కేసు వీగిపోయే అవకాశం తక్కువగా ఉంటుందని పోలీసులకు దిశానిర్దేశం చేశారు.

▪ **న్యాయ వ్యవస్థకు ఆయన అందించిన విశ్లేషణ**

పోలీసులు దర్యాప్తు నివేదిక సమర్పించిన తర్వాత, కోర్టు దానిని ఎలా స్వీకరించాలి ఎలా జశీస్త్రఅఱఓఙఅఎవ తీసుకోవాలి మరియు ఒకవేళ దర్యాప్తు అసంపూర్తిగా ఉంటే మెజిస్ట్రేట్ తనకున్న అధికారాలను ఎలా ఉపయోగించాలో ఆయన వివరించారు.

▪ **గందరగోళానికి తెర**

'రీ-ఇన్వెస్టిగేషన్' (Re-investigation) మరియు "ఫర్దర్ ఇన్వెస్టిగేషన్" (Further Investigation) మధ్య ఉన్న సన్నని వ్యత్యాసాన్ని ఆయన తన పరిశోధనలో చాలా స్పష్టంగా విశ్లేషించారు. ఆయన రాసిన ఈ వ్యాసాలు 'తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ' మ్యాగజైన్లలో మరియు న్యాయ సంబంధిత జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి అని న్యాయవాదులు చర్చించుకొన్నారు.

**ఇంతటి ఉన్నతమైన న్యాయ పరిజ్ఞానం కలిగిన మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ నాగేశ్వరరావు గారు**
**తమ ప్రాంతంలో ఉండడము తమ అదృష్టంగా భావిస్తున్నామని న్యాయవాది శ్రీ బోయిని సత్యనారాయణ న్యాయవాదుల తరపున జడ్జి గారికి**
**ధన్యవాదాలు తెలియజేశారు**

మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ నాగేశ్వరరావు గారు మా ప్రాంతంలో ఉండడము, మాకు మార్గదర్శకంగా ఉందని, ఇది మా అదృష్టమని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ తోట ఆంజనేయులు, మెట్టుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రామ్ రెడ్డి గారు తమ ఆనందం వ్యక్తం చేశారు. న్యాయమూర్తి శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారి పరిశోధన పోలీసులకు మార్గదర్శకంగా ఉందని మెట్టుపల్లి డి.ఎస్.పి శ్రీ రాములు గారు పోలీసు శాఖ తరపున జడ్జి గారికి అభినందనలు తెలియజేశారు. మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ నాగేశ్వరరావు గారి వల్ల న్యాయ శాస్త్రం మరియు న్యాయవాద వృత్తి పట్ల మెరుగైన మెలుకువలు తెలుసుకునే అవకాశం మాకు కలుగుతున్నదని,మెట్టుపల్లి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ దేవరపల్లి నాగేశ్వరరావు గారికి ఆయురారోగ్యాలు కలగాలని, న్యాయవ్యవస్థకు వారి సేవలు మరింతగా లభించాలని ఈ సందర్భంగా న్యాయవాదులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యని కలిసిన నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు

కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 23

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని, గురువారం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చకిలం ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలు, కోర్టు సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు న్యాయ సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం వంటి అంశాలపై చర్చించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, కోర్టుల మౌలిక వసతుల పెంపు కోసం తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్‌తో పాటు సభ్యులను ఎంపీ అభినందించారు. వారు న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో, ప్రజలకు మెరుగైన న్యాయసేవలు అందించడంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు లలిత కుమారి, సాంబశివరాజు తదితర కీలక సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం తర్పా నెం. 32 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కరపత్రం ప్రతినిధి బ్యూరో

నిజామాబాద్ నగరంలోని పద్మశాలి సంఘం తర్పా నెం. 32 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మైసల నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా అధ్యక్షులు మైసల నారాయణ మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కుల బాంధవులందరూ ఐక్యతతో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. తర్పా నెం. 32 నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తేలి ప్రదీప్ వారి కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పద్మశాలీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా, నగర నాయకులు, వివిధ తర్పాల ప్రతినిధుల మరియు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు: రేవంత్‌రెడ్డి

కరపత్రం ప్రతినిధి బ్యూరో

ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు.

## కోర్టు కేసుల పెండింగ్ భారంతో నలుగుతున్న దేశం!

- సామాన్యుడికి న్యాయం అందని దూరంలో
- 5.58 కోట్ల కేసులు
- మహమ్మద్ జుబేర్ (ఐ ఎన్ ఏ ఎం), ఇండియన్ నేషనలిస్ట్ మూవ్‌మెంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి

కరపత్రం ప్రతినిధి వరంగల్, ఏప్రిల్ 23

దేశవ్యాప్తంగా న్యాయ వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని ఇండియన్ నేషనలిస్ట్ మూవ్‌మెంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జుబేర్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భారతదేశంలోని వివిధ కోర్టుల్లో మొత్తం 5.58 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉండటం న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు మాత్రమే కాదని, న్యాయం కోసం ఎదురు చూస్తున్న కోట్లాది సామాన్య ప్రజల వేదనను ప్రతి బింబిస్తున్నాయని అన్నారు. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్ జే డి జీ) తాజా గణాంకాల ప్రకారం జిల్లా మరియు దిగువ కోర్టుల్లో 4.89 కోట్ల కేసులు, హైకోర్టుల్లో 63.94 లక్షల కేసులు, సుప్రీంకోర్టులో 93 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మొత్తం కేసుల్లో దాదాపు 85 శాతం కేసులు జిల్లా కోర్టులలోనే ఉండటం ఆందోళనకరమన్నారు. కోర్టు కేసుల పెండింగ్ కారణంగా రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తమ జీవిత పొదుపులను న్యాయపరమైన ఖర్చులకు వెచ్చించాల్సి వస్తోందని, కేసులు



సంవత్సరాల తరబడి సాగడంతో ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నారని వివరించారు. కొన్ని కేసులు 20 నుంచి 30 ఏళ్లకు పైగా కొనసాగుతున్నాయని, తీర్పు వచ్చే సమయానికి బాధితులు వృద్ధులవడం లేదా మరణించడం వంటి విషాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు న్యాయ వ్యవస్థలో ఆలస్యానికి నిదర్శనమని తెలిపారు. మహారాష్ట్రలో భూమి వివాదంపై 53 సంవత్సరాలు కోర్టు చుట్టూ తిరిగిన ఓ వృద్ధుడు తీర్పు వినకముందే మరణించాడని, ఉత్తరప్రదేశ్‌లో తప్పుడు కేసులో చిక్కుకున్న ఓ కూలీ 20 సంవత్సరాలు జైలులో గడిపి తర్వాత నిర్దోషిగా విడుదలయ్యాడని, కాన్పూర్‌కు చెందిన ఓ వితంతువు తన పెన్షన్ కోసం 45 సంవత్సరాలు పోరాడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ కేసులకు ప్రధాన కారణాలుగా న్యాయ మూర్తుల కొరత, ప్రతి సంవత్సరం భారీగా కొత్త కేసుల నమోదు, ప్రభుత్వం అతిపెద్ద లిటిగెంట్‌గా ఉండటం, తరచూ వాయిదాలు, పాత నిబంధనలు, సాంకేతికత లోపం వంటి అంశాలను జుబేర్ ప్రస్తావించారు. ప్రస్తుతం 10 లక్షల జనాభాకు కేవలం 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే పెండింగ్ కేసులను పూర్తిగా పరిష్కరించడానికి శతాబ్దాల సమయం పట్టే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు కూడా న్యాయమూర్తుల సంఖ్య పెంచకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని పలుమార్లు సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. సింగపూర్, జర్మనీ, యుకే వంటి దేశాలు సాంకేతికత వినియోగం, వేగవంతమైన విచారణలు, మధ్యవర్తిత్వ విధానాల ద్వారా న్యాయవ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో తక్షణ చర్యలుగా ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయడం, కోర్టుల్లో సాంకేతికత వినియోగం పెంచడం, ప్రభుత్వ కేసుల సంఖ్య తగ్గించడం, మధ్యవర్తిత్వ వ్యవస్థను బలోపేతం చేయడం, కోర్టులకు తగిన బడ్జెట్ కేటాయించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. సామాన్య ప్రజలకు వేగవంతమైన, సులభమైన న్యాయం అందించడం ప్రభుత్వాలు మరియు న్యాయవ్యవస్థ ప్రధాన బాధ్యత అని జుబేర్ పేర్కొన్నారు. లేదంటే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఫీజు బకాయిలతో రాష్ట్రంలో విద్యాసంక్షోభం

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య తీవ్రరూపం దాల్చి, విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెడుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. నగర శివారులోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్య ఘటనను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఫీజు బకాయిలను ప్రభుత్వం సమయానికి విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయని సత్యం తెలిపారు. ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి చర్యలు విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయని అన్నారు. "ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, మానవీయ సంక్షోభం" అని వ్యాఖ్యానించారు.
ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 లక్షల మంది విద్యార్థులు ఫీజు బకాయిల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. గత కొంతకాలంలో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఫీజులు చెల్లించకపోవడంతో కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని సత్యం తెలిపారు. పరీక్షల సమయంలో హాల్ టికెట్లు నిలిపివేస్తున్నారని చెప్పారు. దీంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, విదేశీ విద్యకు వెళ్లలేకపోతున్నారని వివరించారు. కొందరు అప్పులు చేసి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారని, మరికొందరు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.
గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల కోట్లాది కుటుంబాలు లాభపడ్డాయని సత్యం గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా స్థాయి పెరిగిందని, పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్య సాధించారని తెలిపారు. ప్రస్తుతం అదే పథకం నిలిచిపోవడం వల్ల సమాజంలో వెనుకడుగు పడే ప్రమాదం ఉందన్నారు.
ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని సత్యం ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో ఆలస్యం, బీసీ కార్పొరేషన్ రుణాల నిలిపివేత, నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కాలేదని, కీలక పదవుల్లో బీసీలకు అవకాశాలు ఇవ్వడం లేదని అన్నారు.
ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని సత్యం హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఫీజు బకాయిల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని సత్యం స్పష్టం చేశారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఏప్రిల్ 24, 2026

# చేనేత హక్కుల సాధన సభకు భారీగా తరలిరావాలి - నాయకుల పిలుపు




**కరపత్రం ప్రతినిధి బ్యూరో**

మోత్కూర్ చేనేత సహకార సంఘంలో గురువారం నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో చేనేత రంగ సమస్యలు, భవిష్యత్ పోరాటాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య సంయుక్తంగా చేనేత కార్మికులకు పిలుపునిచ్చారు.ఏప్రిల్ 24, 2026న ఉదయం 10 గంటలకు చౌటుప్పల్‌లోని పద్మశాలి నగర్‌లో ఉన్న శ్రీ పద్మ వంశీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న "చేనేత హక్కుల సాధన సభ"కు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సభను బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాలు, ఉద్యమ శ్రేయోభిలాషులు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చేనేత రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నాయకులు తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం హ్యాండ్‌లూమ్ టెక్స్టైల్ బోర్డు, హ్యాండిక్రాఫ్ట్ బోర్డు వంటి కీలక సంస్థలను రద్దు చేసి, తక్కువ బడ్జెట్ కేటాయించడం వల్ల రంగానికి అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా వస్త్రాల కొనుగోలు పద్ధతిని పక్కనపెట్టి టెండర్ విధానం అమలు చేయడం వల్ల చేనేత కార్మికులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.హైకోర్టు తీర్పు ప్రకారం టెస్కో ద్వారా మాత్రమే ప్రభుత్వ సంస్థలకు వస్త్రాలు కొనుగోలు చేయాలని స్పష్టత ఉన్నప్పటికీ, దాన్ని అమలు చేయడంలో లోపాలు ఉన్నాయని విమర్శించారు.నేతన్న భరోసా పథకం, త్రిఫ్ట్ పథకం అమలులో ఆలస్యం, సహకార సంఘాల ఎన్నికలు జరగకపోవడం, క్యాష్ క్రెడిట్ రుణమాఫీ సమస్యలు ఇంకా పరిష్కారం కాని అంశాలుగా ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చేనేత కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య, వంగరి బాలరాజు, తాటి లక్ష్మణ్, పసునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు. చేనేత హక్కుల సాధన కోసం నిర్వహించనున్న ఈ సభకు అన్ని వర్గాల చేనేత శ్రేయోభిలాషులు హాజరై తమ సూచనలు అందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# కాజీపేట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

- కాజీపేట దర్గా ఆవరణలో ఎమ్మెల్యే నాయిని, ఖుస్రో పాషా విలేకరుల సమావేశంలో



**కరపత్రం ప్రతినిధి వరంగల్ ఖాజీపేట్ ఏప్రిల్ 23**

కాజిపేట్ దర్గా పీఠాధిపతి తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం కాజీపేటలో హజ్ చైర్మన్ ఖుస్రో పాషా నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాజీపేట ప్రాంతం ఎన్నో ఏళ్లుగా ప్రాథమిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు.దర్గా రైల్వే ట్రాక్ పక్కన ఉన్న రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు.కాజీపేట సోమిడి దర్గా ప్రాంతాలు ఇంకా గ్రామీణ వాతావరణంలోనే ఉన్నాయని వాటి సమగ్ర అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు.శ్మశానవాటికకు రహదారి నిర్మాణం కోసం స్థానిక పెద్దలతో కలిసి త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామని పది రోజుల్లో పనులు ప్రారంభించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.కాజీపేట దర్గా రోడ్డును హైవే ప్రమాణాలతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే,గత పది సంవత్సరాల్లో తీసుకొచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని ఆరోపించారు.ప్రజలను మతం ప్రాంతం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించిన ఆయన గతంలో జరిగిన అవినీతి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతి పైసాను తిరిగి రాబట్టే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాణా





- కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది
- మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విమర్శ

**కరపత్రం ప్రతినిధి బ్యూరో**

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్న ఆర్టీసీ కార్మికులకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నర్సంపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి రాకముందు కార్మికుల పక్షాన ఉంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గద్దెనెక్కిన తర్వాత మాట తప్పారని ఆయన విమర్శించారు.

**హామీల అమలులో వైఫల్యం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని రాణా ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కూడా పీఆర్సీ విషయంలో మాట తప్పారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కార్మికుల విషయంలో ఒకేలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు:

ప్రభుత్వంలో విలీనం: ఆర్టీసీని ప్రభుత్వ శాఖలో విలీనం చేసి, కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి.

లి పీఆర్సీ అమలు: సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను తక్షణమే అమలు చేయాలి.

లి యూనియన్ ఎన్నికలు: ప్రజాస్వామ్యబద్ధంగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలి.

ప్రభుత్వం అసలు సమస్యలను పక్కన పెట్టి కేబినెట్ సమావేశాల పేరుతో కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కుంభం కోమల్ రెడ్డి, మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు మనీష్ గౌడ్, విగ్నేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్రబాబు, చందు, సతీష్, అన్వేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సమ్మెపై ప్రభుత్వం తక్షణం స్పందించి చర్చలు జరపాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్




**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 23**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెపై ఈటెల రాజేందర్ స్పందిస్తూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు అనేక సమరశీల పోరాటాలు చేశారని, తెలంగాణ ఉద్యమంలో వారు పోషించిన పాత్రను తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్నో ఉద్యమాలు జరిగాయని, అయితే అది చాలా కాలం నెరవేరలేదని గుర్తుచేశారు. 2023లో ఆనాటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జీవో జారీ చేసిందని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో నియామకాలు, హామీల అమలు చేస్తుందని ఉద్యోగులు ఆశించారని అన్నారు. కానీ ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదనే అసంతృప్తితో వెంకన్న నాయకత్వంలో ఉద్యోగులు సమ్మెకు దిగారని పేర్కొన్నారు. ప్రజలు ఆర్టీసీ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని భావిస్తున్నప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న సమ్మెతో ప్రభుత్వం చేసిన మోసం బయటపడిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరచిపోయిందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు 60 వేల మంది ఉద్యోగులతో కళకళలాడిన ఆర్టీసీ సంస్థ, కోట్లాది ప్రజలకు, లక్షలాది విద్యార్థులకు సేవలు అందించిందని తెలిపారు. కానీ ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య 38 వేలకే పరిమితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే ఐదేళ్లలో సంస్థను బలహీనపరచి ప్రైవేటీకరణ దిశగా నడిపించే ప్రమాదం ఉందన్నారు. పట్టణాల్లో కాలుష్యం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీని ఆర్టీసీ సంస్థకే అందించి, ఎలక్ట్రిక్ బస్సులను కూడా సంస్థ ద్వారానే నడపాలని సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుదోవ నిర్ణయాల వల్ల ఆర్టీసీ అప్పుల పాలవుతోందని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు సరైన పెన్షన్ కూడా అందని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. గతంలో ఆర్టీసీ సమ్మెలపై విమర్శలు చేసిన నాయకులు, ఇప్పుడు అదే విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. ఆర్టీసీ కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులు కేవలం 40 వేల మంది ఉద్యోగులు మాత్రమే కాదని, కోట్లాది ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న సేవా సిబ్బందని అన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## వరంగల్ పశ్చిమలో రూ.2.90 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



**కరపత్రం ప్రతినిధి కాజీపేట, ఏప్రిల్ 23**

ప్రజా పాలన అభివృద్ధి పథంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గురువారం 48వ, 30వ డివిజన్‌లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రెండు డివిజన్‌లలో కలిపి సుమారు రూ.2.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణాలు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ప్రాంతీయ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పనుల అమలులో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికారులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు కలెక్టర్ సత్యశారద



**కరపత్రం ప్రతినిధి వరంగల్ ఏప్రిల్ 23**

జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్ అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ డా.సత్యశారద తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు.అక్రిడిటేషన్ కోసం అందిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా కార్డులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు 2026--2028 కాలానికి నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు.దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్ జర్నలిస్టులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిపిఆర్వో ప్రేమలతతో పాటు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాం రాంచందర్,మెండు రవీందర్,దొంతు నవీన్,బోడిగ శ్రీనివాస్,మట్టా దుర్గాప్రసాద్,కోదాటి గోపాలకృష్ణ,పల్లెల సోమేశ్వర్,హుస్సేన్ పాషా,బొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ఆత్మహత్యాయత్నం -- ఆర్టీసీ నిరసనలో విషాదం


డ్రైవర్: శంకర్



**కరపత్రం ప్రతినిధి బ్యూరో**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉద్రిక్తతకు దారితీసింది. నర్సంపేట ఆర్టీసీ డిపో ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది.కార్మికుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆ డ్రైవర్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈ ఘటనను గమనించిన తోటి కార్మికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పి, గాయపడిన డ్రైవర్‌ను హుటాహుటిన సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యుల ప్రకారం, బాధితుడు సుమారు 60 నుండి 70 శాతం వరకు కాలిన గాయాలతో తీవ్ర పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. అతనిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధిత కార్మికుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తక్షణమే తన వైఖరిని మార్చుకుని, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ ఘటనతో నర్సంపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్మిక సంఘాలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి



కాజీపేట్ మండలం భట్టుపల్లి రోడ్డులోని ఏజీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ వేడుకలో తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి రాజు (బాబు), అరుణ దంపతుల కుమారుడు సంజయ్ వివాహం ప్రత్యూషతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేడుకకు హాజరైన జంగా రాఘవరెడ్డి నూతన దంపతులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో నిండాలని, పరస్పర ప్రేమాభిమానాలతో జీవితాన్ని సాఫల్యంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, గంగుల రాజిరెడ్డి, జగదీష్ రెడ్డి, రాజారపు స్వామి, మేకల ఉపేందర్, మాచర్ల శేఖర్, బస్కే శ్రీలేఖ కృష్ణ, సిరిపాక కుమార్, కరుణాకర్, సునీల్, చింటూ, పార్టీ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

**- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది.